# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

19 - ఇద్దరు మనుష్యుల ప్రార్థన

(The Prayer of Two Men)



సమర్పించినవారు



# 19 - ఇద్దరు మనుష్యుల ప్రార్థన
# (The Prayer of Two Men)

*లూకా 18:9-14*

దేవునితో హృదయపూర్వకమైన సంభాషణయే ప్రార్థన అని చెప్పవచ్చును. మనము రోగముతో బాధపడుచున్నప్పుడు బాగుచేయమని దేవుని అడుగుతాము. యేసు మనకొరకు మరణించినాడు కనుక మన పాపములను క్షమించుమని మనము దేవుని అడుగుతాము. దేవుడు మనయెడల ఎంతో మంచిగాఉన్నందుకు ఆయనకు వందనములు చెల్లించుదుము.

ఒకదినమున ప్రార్థన చేయుటకు ఇద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్ళిరి. ఒక మనుష్యుడు సన్నిధిలో నిలబడి అందరికంటే తనను ఎక్కువగా ఉంచినందులకు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించెను. తాను చేసినట్లుగా భావిస్తున్న మంచిపనుల నిమిత్తము తనను తాను హెచ్చించుకుంటూ ప్రార్థిస్తున్నాడు. ఇంకొక మనుష్యుడు కూడా ప్రార్థించుటకు వచ్చెను. అతడు దేవాలయము బయట నిలబడి తలవంచి ఈ రీతిగా ప్రార్థించెను. "దేవా! పాపినైన నన్ను కరుణించుము." అతడు తనను తాను హెచ్చించుకొనకుండా తన తప్పులను క్షమించమని దేవునికి ప్రార్థించెను. తన పాపములను క్షమించమని దేవుని అడిగెను. ఇతరుల ఆలోచనలు గ్రహించు యేసు ఈవిధముగా పలికెను. తన పాపములను ఒప్పుకొని దేవుని క్షమాపణను వేడినవాడు రక్షించబడి తన ఇంటికి వెళ్ళెను. దేవుడు ఆ మనుష్యుని ప్రార్థనయెడల ఎంతో సంతోషించినాడు కాని తనను తాను హెచ్చించుకొని ప్రార్థించిన ఆ మొదటి మనుష్యుని ప్రార్థనను దేవుడు అంగీకరించలేదు.

ప్రార్థన

ప్రియమైన యేసు ప్రభువా! మేము తప్పుచేశామని ఒప్పుకుంటూ, నీ క్షమాపణ కొరకై వేడుకుంటున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

కీర్తన 32:5

"నా అతిక్రమములు ఒప్పుకొందుననుకొంటిని. నీవు నాపాపదోషమును పరిహరించియున్నావు."

# బైబిల్ లోని జీవులు

## పక్షులు



పక్షులలో కొన్ని క్రిమి కీటకాదులను తిని ప్రజలకు ఎంతో నహాయము చేయుచున్నవి. మరికొన్ని పక్షులు తిండి ధాన్యాన్ని తిని వేసి ప్రజలకు హాని కలిగించుచున్నవి. కనుక ప్రజలకు పక్షులలో కొన్ని మంచిని చేయుచున్నవి మరి కొన్ని ప్రజలకు హానిని చేయుచున్నవి.

పక్షులు పైకి ఎగురుచున్న రీతిగానే మన ప్రార్థనలు కూడా పక్షుల వలెనే పరలోకమువైపు ఎగురుచూ వెళ్ళును. పైకథలోని మనుష్యులు ప్రార్థించిన రీతిగానే కొన్ని ప్రార్థనలు దేవునిని ఎంతో సంతోషపెట్టును, మరి కొన్ని ప్రార్థనలు దేవునిని బాధించుచుండును.

# కీర్తనలు 86:1-7

1 నేను నిరుపేద, నిస్సహాయుణ్ణి . యెహోవా,
దయతో నా మాట విని నా ప్రార్థనకు జవాబు
ఇమ్ము.
2 యెహోవా, నేను నీ అనుచరుడను. దయతో
నన్ను కాపాడు. నేను నీ సేవకుడను. నీవు నా
దేవుడవు. నేను నిన్ను నమ్ముకొన్నాను. కనుక
నన్ను రక్షించుము.
3 నా ప్రభువా నా మీద దయ చూపించుము.
రోజంతా నేను నీకు ప్రార్థన చేస్తున్నాను.
4 ప్రభువా, నా జీవితాన్ని నేను నీ చేతుల్లో పెడు
తున్నాను. నన్ను సంతోషపెట్టుము, నేను నీ
సేవకుడను.
5 ప్రభువా, నీవు మంచివాడవు, దయగలవాడవు.
సహాయం కోసం నిన్ను వేడుకొనే నీ ప్రజలను
నీవు నిజంగా ప్రేమిస్తావు.
6 యెహోవా, దయకోసం నేను మొరపెట్టుకునే
నా ప్రార్థనలు ఆలకించుము.
7 యెహోవా, నా కష్టకాలంలో నేను నిన్ను ప్రార్థిస్తు
న్నాను. నీవు నాకు జవాబు యిస్తావని నాకు
తెలుసు.